ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి మూడు రోజులపాటు గుజరాత్ లో పర్యటిస్తారు.

2. సమగ్ర న్యాయం కోసం వినూత్న పరిష్కారాల రూపకల్పన-దిశా 2.0 పథకం పై న్యాయ మంత్రిత్వ శాఖ ఈరోజు ఒక వర్క్ షాప్‌ను నిర్వహిస్తుంది.

3. ఫార్మకో విజిలెన్స్ లో భారత ప్రయాణం ఆత్మనిర్భరతకు అద్భుతమైన ఉదాహరణగా నిలిచిందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ అన్నారు.

4. జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత ఈవెంట్ లో భారత్ రెండు పతకాలు కైవసం చేసుకుంది.

**PREZ-GUJARAT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి రేపు కేవాడియాలోని ఏక్తా నగర్‌లో జరిగే 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. ఎల్లుండి వడోదరలో జరిగే మహారాజా సయాజీరావు బరోడా విశ్వవిద్యాలయం 75వ వార్షిక స్నాతకోత్సవానికి హాజరవుతారు. బ్రహ్మకుమారీస్ వారి 'ప్రపంచ పునరుద్ధరణకై ఆధ్యాత్మిక జాగృతి' అనే ప్రచారాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వడోదరలో ప్రపంచ ఆధ్యాత్మిక భవన కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, బ్రహ్మకుమారీస్ నడియాడ్ వారి వికసిత్ భారత్ కోసం యువత, దేశ నిర్మాణానికై అంతర్గత శక్తిని మేల్కొలపడం' అనే ప్రచారాన్ని వర్చువల్‌గా ప్రారంభిస్తారు.

**NSD**

**DISHA WORKSHOP**

సమగ్ర న్యాయం కోసం వినూత్న పరిష్కారాల రూపకల్పన-దిశా 2.0 పథకంపై న్యాయ మంత్రిత్వ శాఖ ఈరోజు ఒక వర్క్ షాప్‌ను నిర్వహిస్తుంది. దేశ వ్యాప్తంగా సాంకేతికత ఆధారిత న్యాయ సేవలు, న్యాయ అవగాహన కార్యక్రమాల ద్వారా న్యాయ వ్యవస్థ బలోపేతంపై చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ వర్క్ షాప్ లో పాల్గొంటారు. గోవా గవర్నర్ పుసపాటి అశోక్ గజపతి రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారు. అందరికీ అందుబాటులో, సమ్మిళితంగా న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కామన్ సర్వీస్ సెంటర్లు- CSCలు, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రాష్ట్రంలోని న్యాయ సంస్థలు, ఇతర భాగస్వాముల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**NSD**

**VP - IIWW 2026**

9వ ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ 2026 ను ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని 'వాతావరణ మార్పులను తట్టుకోగల నీటి నిర్వహణ' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నెదర్లాండ్స్, జర్మనీ భాగస్వామ్య దేశాలుగా, పద్నాలుగు రాష్ట్రాలు భాగస్వామ్య రాష్ట్రాలుగా పాల్గొంటాయని, ఆరు కేంద్ర మంత్రిత్వ శాఖలను కూడా ఆహ్వానించినట్లు జలశక్తి మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈనెల 22 నుంచి 25 తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ కార్యక్రమంలో సుస్థిర, వాతావరణ మార్పులను తట్టుకోగల నీటి నిర్వహణ కోసం వినూత్న సాంకేతికతలు, ఉత్పత్తులు, పరిష్కారాల పై చర్చిస్తారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**ADD JAISHANKAR - UNGA**

అమెరికాలోని న్యూయార్క్‌లో రేపటి నుంచి ఈనెల 28 వరకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వార్షిక ఉన్నత స్థాయి చర్చలు జరుగుతాయి. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం 81వ ఉన్నత స్థాయి సెషన్‌లో భారత ప్రతినిధి బృందానికి విదేశాంగ మంత్రి డా. జయశంకర్ నేతృత్వం

వహిస్తారు. విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, పరివర్తనను నిర్వహించేందుకు: అందరికీ ప్రయోజనం చేకూర్చే ఐక్యరాజ్య సమితి అనే ఇతివృత్తంతో ఈ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్య దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొంటారు. వీరు ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై తమ ప్రాధాన్యతలు, వైఖరులను వివరిస్తారు. సర్వసభ్య సమావేశం కోసం న్యూయార్క్‌లో సమావేశమవుతున్న ప్రపంచ నాయకులు అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని, అప్పుడే ఒక మెరుగైన ప్రపంచాన్ని నిర్మించగలమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు.

**NSD**

**FISHERIES MEETING**

మత్స్య పరిశ్రమ అభివృద్ధిపై మత్స్య శాఖ ఈరోజు కోల్‌కతాలో ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ సమావేశానికి కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి సహ-అధ్యక్షత వహిస్తారు. పశ్చిమ బెంగాల్‌లో అపారమైన మత్స్య సంపద సామర్థ్యానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశంలో పశ్చిమ బెంగాల్‌లోని వివిధ పథకాలు, కార్యక్రమాల పురోగతి, భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై చర్చిస్తారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**ANUPRIYA - NATIONAL FORMULARY**

ఫార్మకో విజిలెన్స్ లో భారత ప్రయాణం ఆత్మనిర్భరతకు అద్భుతమైన ఉదాహరణగా నిలిచిందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు భారత జాతీయ ఫార్ములరి 7 వ సంచికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో 1100 కు పైగా ప్రతికూల ఔషధ ప్రతిచర్యల పర్యవేక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని, వీటి సంఖ్యను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి వరకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. భారత్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ రోగి భద్రతా డేటాబేస్‌కు

ఔషధ భద్రత సమాచారాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. WHO కు ఈ సమాచారాన్ని అందించడంలో భారత్ 2014 లో 123 వ ర్యాంకు నుంచి 8 వ ర్యాంకుకు ఎదిగిందని మంత్రి ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా, పౌరులు స్వీయ వైద్యానికి దూరంగా ఉండాలని, నిపుణుల ప్రిస్క్రిప్షన్‌ను అనుసరించాలని, ఏదైనా ఔషధం దుష్ప్రభావాలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు.

బైట్ ... అనుప్రియ పటేల్, కేంద్ర మంత్రి

**NSD**

**JOSHI -SECI**

భారత సౌర ఇంధన సంస్థ 15వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆ సంస్థకు అభినందనలు తెలిపారు. గత 15 ఏళ్లుగా, దేశ పునరుత్పాదక ఇంధన ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, దేశ స్వచ్ఛ ఇంధన వ్యవస్థను బలోపేతం చేయడంలో SECI కీలక పాత్ర పోషించిందని మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**BIRLA - KHEJADLI SACRIFICE DAY**

18వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని ఖేజడ్లీ గ్రామంలో ఖేజ్రీ చెట్ల పరిరక్షణకై తమ ప్రాణాలర్పించిన అమృతా దేవి బిష్ణోయ్ సహా ఇతర అమరవీరులందరికీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నివాళులర్పించారు. ఈరోజు ఖేజడ్లీ త్యాగ దినం సందర్భంగా, పర్యావరణాన్ని ప్రేమించే ఆ త్యాగధనుల జ్ఞాపకాలు నేటికీ రాజస్థాన్ ప్రజల చైతన్యంలో అంతర్భాగంగా నిలిచి ఉన్నాయని ఓం బిర్లా అన్నారు. భారత్ లో పర్యావరణ పరిరక్షణ భావన కొత్తది కాదనే విషయాన్ని ఖేజడ్లీ చెబుతుందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**REV ASIAN GAMES**

జపాన్‌లోని నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో, పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత ఈవెంట్ లో భారత్ రెండు పతకాలు కైవసం చేసుకుంది. హిమాంశు ధిల్లాన్ 252.4 స్కోరుతో రజత పతకాన్ని గెలుచుకోగా, రుద్రాంక్ష్ పాటిల్ 230.9 స్కోరుతో కాంస్య పతకాన్ని

కైవసం చేసుకున్నాడు. అంతకుముందు, పురుషుల 10-మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో కూడా భారత్ రజత పతకాన్ని గెలుచుకుంది. హిమాన్షు ధిల్లాన్, పార్థ్ మానే, రుద్రాంక్ష్ పాటిల్ ల త్రయం 1890.1 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచింది.

**NSD**

**IMD WEATHER**

తెలంగాణ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, మహారాష్ట్రలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజులలో రాజస్థాన్, పంజాబ్, సౌరాష్ట్ర, కచ్ లలో పరిస్థితులు నైరుతి రుతుపవనాల తిరోగమనానికి మరింత అనుకూలంగా ఉంటాయని పేర్కొంది. జార్ఖండ్, ఒడిశా, రాయలసీమ, కొంకన్, గోవా, మధ్యప్రదేశ్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు రాజస్థాన్, గుజరాత్, కేరళం, మాహే, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో రేపటి వరకు ఇలాంటి పరిస్థితులే కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**SEVA SANKALP ABHIYAN - PM KISAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రజాసేవయే దేశసేవ అనే సూత్రం, ప్రధానమంత్రి నిబద్ధత, ప్రస్థానానికి మార్గదర్శకమయ్యాయి. సేవ, సుపరిపాలన అనే దార్శనికతతో ప్రేరణ పొంది, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ ను సాధించాలనే లక్ష్యం దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ నిబద్ధత, సమ్మిళిత అభివృద్ధి, సామాజిక సాధికారత ద్వారా ప్రజల జీవితాలలో పరివర్తనను తీసుకువస్తోంది.

**NSD**

**SHAH-LAKSHMANRAO INAMDAR**

ఈరోజు లక్ష్మణ్ రావు ఇనామ్‌దార్ జయంతి సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనకు నివాళులర్పించారు. లక్ష్మణ్ రావు తన సేవ, సహకారంతో సమాజాన్ని శక్తివంతం చేశారని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. గుజరాత్ లో జరిగిన సహకార ఉద్యమానికి ఆయన దిశానిర్దేశం చేశారని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అమిత్ షా తెలిపారు.

**SHUKLA MP-I 21.09.2026**
**PREZ-GUJARAT**

President Droupadi Murmu will be on a three day visit to Gujarat beginning today. She will preside over the presentation ceremony of the 72nd National Film Awards at Ekta Nagar, Kevadia tomorrow. On Wednesday, the President will grace the 75th annual convocation ceremony of the Maharaja Sayajirao University of Baroda at Vadodara. She will also launch Brahma Kumaris' campaign 'Spiritual Awakening for World Renewal' and inaugurate the 'Global Spiritual Palace' Retreat Centre at Vadodara. The President will virtually launch the campaign 'Youth for Viksit Bharat: Awakening Inner Strength for Nation Building' of Brahma Kumaris Nadiad on the occasion.

**CB/ANUPAM/0405**

**SHUKLA :: AARTI MP-I 21.09.2026**
**DISHA WORKSHOP**

Union Law and Justice Ministry will organise a workshop under the DISHA (Designing Innovative Solutions for Holistic Access to Justice) 2.0 Scheme today, at the University Auditorium of the India International University of Legal Education & Research, South Goa. Our correspondent has filed this report:

**[V/C- MAHESH]**

***The workshop will focus on strengthening access to justice through technology-enabled legal services, legal awareness and pro bono legal assistance.***

***Best reels created under the "Nyaya Prabodh: Awakening to Justice - Know Your Rights in 90 Seconds" campaign will be showcased on this occasion. A Slogan Competition under Nyaya Prabodh will also be launched during the programme.***

***Another session will focus on the Nyaya Bandhu Pro Bono Legal Services Programme.***

***Through initiatives such as Tele-Law, Nyaya Bandhu, Legal Literacy and Legal Awareness Programmes and VIDHI-Sanjeevani, the Department of Justice is working towards making legal services more accessible, understandable and affordable to citizens in remote and underserved areas. For Aaj Savere Mahesh Chopade Panaji."***

**<><>MAHESH CHOPADE, PANAJI, MAIL, 0645**

**SANJIO DP-I 20.09.2026**

**VP - IIWW 2026**

Vice President C P Radhakrishnan will inaugurate the 9th India International Water Week (IIWW) 2026 in New Delhi on Tuesday. The five day event is being organised on the theme Climate Resilient Water Management. The Jal Shakti Ministry today informed that the international event will witness the participation of Netherlands and Germany as Partner Countries while fourteen states will participate as partner states and six Central Ministries and Departments have been invited to participate as Partner Ministries and Departments.

The Ministry noted that a four day international exhibition will also be organised from the 22nd to 25th of September. The exhibition will provide a platform for showcasing innovative technologies, products and solutions for sustainable and climate-resilient water management. The Second International WASH Conference 2026 will also be organised by the Department of Drinking Water and Sanitation from the 22nd to 24th of September. It will focus on drinking water access, sanitation infrastructure, hygiene behaviour and public health, with emphasis on scalable, affordable and sustainable solutions. The Ministry said that deliberations during the event will cover inclusive and equitable water governance, collaboration for optimal use of water resources, technology and community for water security, water in climate-related risk, innovative financing models for water infrastructure and modernization, sustainable water resources management and water for people and planet.

**<><>SAUMYA/AMAN/1242**

**SHUKLA MP-I 21.09.2026**

**ADD JAISHANKAR - UNGA**

Dr Jaishankar's visit to New York comes as world leaders prepare to gather at the UN headquarters for the annual high-level General Debate, scheduled from September 22 to 28. The 81st session of the UN General Assembly is being held under the theme “Restoring trust, managing transformation: A United Nations that delivers for all.” The General Assembly will bring together presidents, prime ministers and senior representatives from all 193 UN member states, who will outline their priorities and positions on major international issues. UN Secretary-General

Antonio Guterres has called on world leaders to strengthen international cooperation as they gather in New York for the General Assembly. In a video message, Guterres said, "Come together for peace, dignity, justice, and humanity. Only with international cooperation we can build a better world. Guterres is attending his final UN General Assembly as Secretary-General, with his tenure set to conclude later this year. According to the United Nations, the 81st session will focus on revitalising global cooperation, advancing the Sustainable Development Goals and promoting collective action for peace, dignity and equality. The UN General Assembly's high-level week will also feature discussions on global conflicts, development, climate change, humanitarian challenges and other pressing international issues. The General Debate is expected to provide a major platform for leaders to present their foreign policy priorities and engage on key global developments.

**ANI/0722**

**TRIPTI EP-I 20-09-2026**
**FISHERIES MEETING**

The Department of Fisheries will organize a review meeting on development of fisheries in Kolkata tomorrow. The Meeting will be co-chaired by Union Minister of Fisheries Rajiv Ranjan Singh, and West Bengal Chief Minister Suvendu Adhikari. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying said, the review meeting is being organized to chalk out a roadmap for huge untapped fisheries potential in West Bengal. The Ministry said, it will provide a comprehensive platform to review the progress of various schemes and programmes in West Bengal and deliberate on key focus areas for its future development. Strengthening market linkages, ornamental fisheries, post-harvest infrastructure, and advancing the vision of a resilient, inclusive and globally competitive fisheries sector in the West Bengal will also be among the targets.

**NISHA/AKSHIT/1650**

**GAURAV DP-1 21.09.2026**

**ANUPRIYA - NATIONAL FORMULARY EARLY**

Minister of State for Health and Family Welfare Anupriya Patel today said that India's journey in Pharmacovigilance has been a remarkable

example of self reliance over the years. She said this while releasing the 7th Edition of National Formulary of India in New Delhi. The Minister said that currently more than one thousand one hundred Adverse Drug Reaction Monitoring Centres are operational in the country and the Government aims to increase this number up to the primary health facility level. She informed that the country now provides pharmacovigilance data to WHO patient safety database. The Minister further highlighted that India has risen from the 123rd rank in 2014 to 8th rank in providing this data to WHO. She also said that 25 countries in the world recognize and accept the Indian pharmacopoeia. On the occasion, the Minister appealed the citizens to avoid any form of self medication, follow professional prescription and never ignore a sudden or unexpected side effect of any medicinal drug.

**BYTE - ANUPRIYA PATEL**

**<><>SAMARTH/AMAN/1134 HRS**

**SHUKLA DP-I 21.09.2026**

**JOSHI - SECI**

Union Minister of New and Renewable Energy Pralhad Joshi has congratulations to Solar Energy Corporation of India (SECI) on its 15th Foundation Day today. In a social media post, Mr Joshi said that SECI has played an important role in advancing India’s Renewable Energy journey and strengthening the country’s Clean Energy ecosystem in the past 15 years.

**SAMARTH/0823 HRS**

**SHUKLA MP-I 21.09.2026**

**BIRLA - KHEJADLI SACRIFICE DAY**

Lok Sabha Speaker Om Birla has paid respects to Amrita Devi Bishnoi and all the martyrs who laid down their lives for the protection of Khejri trees in Khejadli village of Rajasthan during the the eighteenth century. On Khejadli Sacrifice Day today, Mr Birla said that the memory of those environment-loving sacrificers remains an integral part of Rajasthan's folk consciousness to this day. In a social media post, he said that the story of Khejadli tells that the concept of environmental conservation is neither new

nor modern in India. He added that Rajasthan is not only renowned for its tales of valour, sacrifice, and heroism, but also for a profound tradition of deep faith in nature. The Lok Sabha Speaker further said that the story of Khejadli reminds the citizens of their responsibility towards the environment around them.

**SAMARTH/0739**

**SHUKLA MP-I 21.09.2026**
**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall in Chhattisgarh, Coastal Andhra Pradesh, Telangana, Tamil Nadu, Puducherry, Karnataka and Madhya Maharashtra today. Weather Agency said that conditions are favourable for further withdrawal of Southwest Monsoon from some more parts of Rajasthan and some parts of Punjab, Saurashtra, Kutch during the next two days. Met Department has predicted thunderstorms accompanied by lightning and gusty winds over Jharkhand, Odisha, Rayalaseema, Konkan, Goa, Madhya Pradesh, Lakshadweep and Andaman and Nicobar Islands for the day. Similar weather conditions are expected over East Rajasthan, Gujarat, Kerala, Mahe, West Bengal and parts of North East India till tomorrow.

**SAMARTH/0711**

**SHUKLA :: AARTI MP-I 21.09.2026**
**SEVA SANKALP ABHIYAN - PM KISAN**

Prime Minister Narendra Modi is completing 25 years in public service. His journey is guided by the principle of "Jan Seva Se Desh Seva" and a continued commitment to public service. Inspired by this vision of service and good governance, the government is working towards the goal of a developed India by 2047. This commitment, through inclusive development and social empowerment, is bringing about a transformation in people's lives. In this context, we bring you a report on the PM-KISAN scheme.

**[CAPSULE- VIPIN MISHRA]**

"***In Madhya Pradesh, a large number of farmers are benefiting from the PM-KISAN scheme. Under the scheme, eligible farmers receive financial assistance of six thousand rupees every year in three equal installments, directly into their bank accounts. This support is useful for farmers to meet their needs for***

***fertilizers, seeds and other farming activities.Prime Minister Narendra Modi said that the government is continuously working keeping the needs of farmers in mind.***

**BITE - PRIME MINISTER NARENDRA MODI**

[ "Our government is also working keeping in mind the needs of small farmers. Our farmer friends grow fruits and vegetables and are also involved in animal husbandry. PM-KISAN Samman Nidhi is helping crores of such small farmers**."]**

***The scheme was started in 2019. So far, more than four lakh 47 thousand crore rupees have been transferred to farmers through 23 installments. More than nine crore 49 lakh farmers benefited from the 23rd installment.The Central Government has now approved the continuation of the PM-KISAN scheme from 2026-27 to 2030-31. A total financial provision of three lakh 15 thousand crore rupees has been made for the scheme. Chhindwara farmer Basant Patel said that farmers are happy with the decision to continue the scheme for five more years.***

**Bite - Farmer**

**["**We are very happy that the Kisan Samman Nidhi scheme has been extended for five more years. This scheme is very useful for farmers. It helps us in buying seeds and fertilizers and is also useful during the sowing season. We thank the Narendra Modi government**."]**

***Women farmers have also benefited from the scheme. More than one lakh six thousand crore rupees has been given to women farmers so far. The scheme uses digital verification, Aadhaar authentication and Direct Benefit Transfer to send the money directly to farmers. For Akashvani News I am Vipin Mishra , from Bhopal."***

**VIPIN MISHRA, BHOPAL, MAIL/0437**

**SHUKLA DP-I 21.09.2026**

**SHAH - LAKSHMANRAO INAMDAR**

Union Home Minister Amit Shah has paid tributes to Lakshmanrao Inamdar on his birth anniversary today. In a social media post, Mr Shah said that Lakshmanrao Inamdar empowered the society through his national service, organization building, and cooperation. The Home Minister added that Lakshmanrao Inamdar gave a new direction and momentum to the cooperative movement in Gujarat, and shaped numerous activists like a

guardian. He said that the life of Lakshmanrao Inamdar remains an inspiration for all.

**SAMARTH/0938 HRS**

**GAURAV DP-II 21.09.2026**

**REV. ASIAN GAMES**

In the Asian Games, India secured a double podium finish in the men's 10-metre air rifle event in Nagoya, Japan. Himanshu Dhillon won the silver medal with a score of 252.4, while Rudrankksh Patil clinched the bronze with 230.9. Earlier, India had also won the silver medal in the men's 10-metre air rifle team event. The Indian trio of Himanshu Dhillon, Parth Mane and Rudrankksh Patil finished second with a total score of 1890.1, behind China's score of 1899.0. In Mixed Martial arts, Suchika Tariyal bagged the bronze medal after losing 0-2 to Singapore's Hui Hoon Toe in the women's 60-kilogram traditional semi-final.

**<><><>RUPESH/SHIWAM/NET/1046 HRS**